# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**తేది: 2.2.2017**

**గౌరవనీయులైన ఎన్నికల కమిషనర్ గార్కి,**

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు ఎలక్షన్ కమీషనర్ సి.భన్వర్‌లాల్ గారికి ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి. ఓటర్ల ఫైనల్ లిస్ట్‌లో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఇవి మూడు నియోజకవర్గాలలోను కనిపిస్తున్నాయి. తగిన పరిశీలన చేసి తొలగించమని వివిధ స్థాయిలలోని ఎన్నికల అధికారులను ఇప్పటికే చాలాసార్లు కోరటం జరిగింది. తప్పులను సరిచేయమని మీరు కూడా అనేకసార్లు ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ తుది ఓటర్ల జాబితాలో ఆ పరిశీలన జరుగలేదు. అనర్హుల జాబితా తొలగించలేదు. అధికారులు వెరిఫికేషన్ చేయలేదు. దొంగ ఓటర్లను కొందరు కావాలనే చేర్పించారు. ఈ రకమైన పొరపాట్లను వెంటనే సరిదిద్దాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని  కోరుతున్నాము.

**(1)** ఒక ప్రాంత ఓటర్లు ఒకే బూత్‌లో కాకుండా వేరువేరు బూత్‌లలో నమోదయి ఉన్నాయి. అలా కాకుండా మున్సిపల్ వార్డుల వారీగా ఒక ప్రాంత ఓటర్లను ఆప్రాంత బూత్‌లోనే ఉండేట్లుగా చర్యలు తీసుకోవాలి.

**(2)** మున్సిపల్ పట్టణాలకు ఆనుకొని ఉన్న మండలాల్లోని బూత్‌లలో జిల్లావ్యాపితంగా వివిధ మండలాలలో ఓట్లు ఉంటున్నాయి. ఎక్కడ నివాస అడ్రసు ఉంటే అక్కడే ఓట్ ఉంటుందనే నిబంధన అమలు చేయాలి.

**(3)** ఒకే చిరునామాలో అనేకమంది నివాసం ఉంటున్నట్లుగా ఓటర్ల పేర్లు ఉన్నవి. అక్కడ నివాసం ఉండని వారి పేర్లు తొలగించాలి.

**(4)** ఒకే గ్రామంలోని ఓటర్లు కొన్ని ఒక బూత్‌లో, మిగిలినవి ఇంకొక బూత్‌లో ఉంటున్నవి. ఒక గ్రామంలోని ఓట్లు అన్ని ఒకే బూత్‌లో ఉండాలి.

**(5)** డోరు నెంబరు లేకుండా కొన్ని ప్రాంతాల్లో నమోదయ్యాయి. వాటి వివరాలు
– ఎస్.ఆర్.నగర్, వైకుంఠపురం, తనపల్లి, కుంట్రప్రాలెం, కొత్తపల్లి మొత్తం 53 మంది ఓటర్లు.

**(6)** అనంతపురంలో ఓటర్ల నమోదుకు సంబంధించి జరిగిన పొరపాట్లు:

1. ఓటర్ల నమోదులో అక్టోబరు 2013 తరువాత పాస్ అయిన వారికి అర్హత లేదు. అయినా ఓట్లను నమోదు చేశారు.
2. ఓటరు పేరు ఒకరిది, డిగ్రీ సర్టిఫికెట్ ఒకరిది పెట్టారు.
3. ఓటరు పేరు ఒకరిది, ఫోటో వేరొకరిది ఉన్నా ఓటరుగా నమోదు చేశారు.
4. రెండుసార్లు నమోదు అయినవి కూడా ఉన్నాయి.
5. బూత్ పరిధికి సంబంధంలేని, దూరంగా ఎక్కడో ఉన్న గ్రామాలను చేర్చడం వల్ల వచ్చిన ఇబ్బందులను తొలగించాలి

– వీటికి సంబంధించిన నిర్దిష్ట వివరాలను అటాచ్‌మెంట్‌లో ఇచ్చాము. పరిశీలించగలరు.

కనీస పరిశీలన లేనందున ఫైనల్ ఓటర్ జాబితాలో ఇటువంటి తప్పులు దొర్లాయి. వెంటనే తొలగించగలరు.

**అభివందనములతో....**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి

**(వై.వెంకటేశ్వరరావు)**
కార్యదర్శివర్గ సభ్యులు